ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 06.04.2024 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. తెలంగాణలో బీఆర్ఎస్ హయాంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ అంశం పైన సి బిఐ దర్యాప్తునకు ఆదేశించాలని బిజెపి రాష్ట్ర ప్రతినిధి బృందం గవర్నర్ సిపి రాధాకృష్ణన్ ను కోరింది.

2. కాంగ్రెస్ పార్టీ ఈ సాయంత్రం రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ నుంచి జనజాతర పేరిట బహిరంగ సభతో పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టింది.

3. రాష్ట్రాల్లో నీటి సంక్షోభానికి కాంగ్రెస్ పార్టీ బాధ్యత అని మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు చేసిన విమర్శలను సేద్యపు నీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తిప్పికొట్టారు.

4. రానున్న 24 గంటల పాటు ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట్, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణ్ పేట్, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడ గాల్పులు వీస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది.

**CBI:** తెలంగాణలో బీఆర్ఎస్ హయాంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ అంశం పైన సి బిఐ దర్యాప్తునకు ఆదేశించాలని కోరుతూ గవర్నర్ సిపి రాధాకృష్ణన్ కు బిజెపి రాష్ట్ర ప్రతినిధి బృందం ఒక వినతి పత్రం సమర్పించింది . జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్ నేతృత్వంలోని ఈ ప్రతినిధి బృందం ప్రస్తుతం ప్రైవేటు వ్యక్తులు , రాజకీయ ప్రత్యర్థుల టెలిఫోన్ ట్యాపింగ్ పై దర్యాప్తు జరుగుతోందని, 2014-2023 మధ్య టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఈ ట్యాపింగ్ జరిగిందని తెలియజేసింది. సీనియర్ పోలీస్ అధికారులకు దీనితో ప్రమేయం ఉందని సాక్ష్యాధారాలు ఉన్నాయని ప్రైవసీ భద్రత ఉల్లంఘన తీవ్రంగా జరిగిందని పేర్కొంది . టిఆర్ఎస్

నాయకుల ప్రోద్బలంతో వ్యాపారుల నుంచి డబ్బు గుంజడం ఆరోపణలు కూడా వస్తున్నట్లు బిజెపి ప్రతినిధి బృందం తెలియచేస్తూ ఈ వ్యవహారంపై సిబిఐ దర్యాప్తుకు ఆదేశించాలని కోరింది.

పిఎన్

**CONGRESS:** కాంగ్రెస్ పార్టీ ఈ సాయంత్రం రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ నుంచి పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టింది. జనజాతర పేరుతో ప్రస్తుతం జరుగుతున్న ఈ భారీ బహిరంగ సభ కోసం టీపీసీసీ విస్తృతంగా ఏర్పాట్లు చేసింది. AICC అగ్ర నాయకులు మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ, రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు ఈ సభలో పాల్గొంటారు. ఈ వేదిక పై నుంచి నుంచి ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ ఎన్నికల ఆ పార్టీ మేనిఫెస్టో తెలుగు ప్రతిని విడుదల చేస్తారు. మహాకూటమి నాయకులు కూడా కార్యక్రమంలో పాల్గొనవచ్చునని భావిస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల కోసం ఏఐసీసీ రూపొందించిన మ్యానిఫెస్టోలో 'పాంచ్ న్యాయ్.. ప చ్చీస్ గ్యారెంటీ' పేరుతో ఐదు రకాల ప్రధాన హామీలు ఇస్తున్నట్టు రాష్ట్ర పీసీసీ ఒక ప్రకటనలో పేర్కొంది. తెలంగా ణకి సంబంధించి 23 అంశాలు ఉన్న ఈ ఎన్నికల ప్రణాళికలో మేడారం జాతరకు జాతీయ హోదా కల్పించడం , పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ మొదలైనవి ఉన్నాయి. కాజీపేటలో రైలు కోచ్ ఫ్యాక్టరీ , రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్ వైపు వెళ్ళిన అయిదు మండలాలని తెలంగాణలో పునర్ విలీనం చేయడం కూడా ఈ హామీల్లో ఉన్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వంద రోజుల పాలన విజయాలతో పాటు కేంద్రంలో కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వస్తే చేపట్టబోయే కార్యక్రమాలపై సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివారిస్తారని పార్టీ వర్గాలు తెలిపాయి.

ఎస్ డి పి

**UTTAM:** రాష్ట్రాల్లో నీటి సంక్షోభానికి కాంగ్రెస్ పార్టీ బాధ్యత అని మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావు చేసిన విమర్శలను సేద్యపు నీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తిప్పికొట్టారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కారణంగానే నీటి సంక్షోభం ఏర్పడిందని మంత్రులు

పొన్నం ప్రభాకర్ , జూపల్లి కృష్ణారావుతో కలిసి ఈరోజు గాంధీభవన్లో మాట్లాడుతూ ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల పంపకం కారణంగా టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రాష్ట్రం మరింత నీరు కోల్పోయిందని అన్నారు . కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం ప్రాజెక్టును నీటి అవసరాల కోసం వినియోగించడం లేదని ఆరోపణలు తిప్పికొడుతూ ఆయన మేడిగడ్డ బ్యారేజ్ కి జరిగిన విధ్వంసం కారణంగా జాతీయ ఆనకట్ట భద్రత ప్రాధికార సంస్థ ఈ బ్యారేజ్ వినియోగాన్ని నిలుపు చేసిందని తెలియజేశారు . కాళేశ్వరం ప్రాజెక్టు సమస్యకి ఒక శాస్త్రీయమైన పరిష్కారం కనుగొనేంత వరకు ప్రాజెక్ట్ వినియోగంలోకి రాదని ఉత్తమ కుమార్ రెడ్డి చెప్పారు. కాంగ్రెస్ నాయకుల గురించి ప్రస్తావిస్తూ మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు ఉపయోగించిన భాష పట్ల కూడా ఉత్తంకుమార్ రెడ్డి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.

శంకర్

**BJP:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ 44వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఈరోజు హైదరాబాద్ నాంపల్లిలో పార్టీ కేంద్ర కార్యాలయంలో ఉత్సాహంగా జరుపుకుంది . ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ కేంద్ర మంత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి పార్టీ కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేశారు . నరేంద్ర మోది నాయకత్వంలో అనేక మైలురాళ్లను చేరుకున్నామని, 370 అధికరణం రద్దు, అయోధ్యలో రామాలయ నిర్మాణం, వివిధ సంక్షేమ పథకాల అమలు మొదలైనవి ఆయన నాయకత్వంలో సాధించామని అన్నారు . భౌగోళికంగా నరేంద్రమోది నాయకత్వం ఎంతో ఘనత సాధించిందని , ప్రపంచ వేదిక పైన భారత్ హోదా మరింతగా పెరిగిందని ఆయన అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫిర్ ఏక్ బార్ అనే నినాదంతో ఎన్డీఏ ఘన విజయం సాధిస్తుందని కిషన్ రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు.

పిఎస్

**KAVITHA:** ఢిల్లీ మద్యం విధానం కుంభకోణం కేసుకి సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో తనను జైల్లో ప్రశ్నించేందుకు వాంగ్మూలం నమోదు చేసేందుకు సిబిఐ చేసిన అభ్యర్థనను వ్యతిరేకిస్తూ భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కవిత ఈరోజు ఢిల్లీలో కోర్టును ఆశ్రయించారు. తీహార్ జైల్లో కవితను ప్రశ్నించేందుకు నిన్న సిబిఐ ని కోర్టు అనుమతించింది.

తమకు తెలియకుండా అభ్యర్థన దాఖలు చేయడం ద్వారా సిబిఐ న్యాయ ప్రక్రియకు వి   గాతం కలిగించిందని ఆమె తరఫున వాదించారు . కవిత వైపు వాదనలు కూడా వినేంత    వరకు ఈ అనుమతిని నిలుపు చేయాలని ఆయన కోరారు. కోర్టుకి హాజరైన సి        బిఐ ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ కవిత సమర్పించిన దరఖాస్తు జవాబు ఇచ్చేందుకు సమయం కావాలని కోరారు. ఇరుపక్షాల వాదనలు విన్న కోర్టు మధ్యంతర ఆదేశాలు ఇచ్చేందుకు నిరాకరించి ఈనెల పదో తేదీకి విచారణ వాయిదా వేసింది.

డెస్క్

**BREAK**

**EXHIBITIOIN:** ఇస్లామిక్ కాలిగ్రఫీకి సంబంధించిన ఒక ప్రదర్శన ఈరోజు హైదరాబాదులోని సాలార్జంగ్ మ్యూజియంలో ప్రారంభించారు. 15వ శతాబ్దం నుంచి ప్రస్తుత కాలం వరకు క్యాలిగ్రఫీ పరిణామక్రమాన్ని చూపే 45 పానెల్స్ ను ఈ ప్రదర్శనలో చేర్చారు. ఖోరాన్ లో    వాఖ్యాలకు ఉపయోగించిన కూఫీ రాతతో పాటు ఇరాన్  , ఇరాక్ దేశాల్లో వాడుకలో ఉన్న నస్క్    తలిక్ స్క్రిప్టులను కూడా వీటిలో ప్రదర్శించారు.     ఉర్దూ  వార్త పత్రికల్లో ప్రస్తుతం సమకాలీనంగా ఉపయోగిస్తున్న నస్టాలిక్ రాతను కూడా ఈ ప్రదర్శనలో చేర్చారు. ఈ ప్రదర్శన ఈ నెల 16వ తేదీ వరకు కొనసాగుతుంది.

పిఎన్

**WEATHER:** రాష్ట్ర వ్యాప్తంగా ఈరోజు వడగాడ్పులు వీస్తున్నాయి. రానున్న 24 గంటల పాటు ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట్, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణ్ పేట్, జోగులాంబ గద్వాల జిల్లాల్లో కొనసాగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఉష్ణోగ్రతలు రెండు , మూడు డిగ్రీలు ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని తెలియజేసింది. రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, సిద్దిపేట, యాదాద్రీ భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్     జిల్లాల్లో రానున్న రెండు రోజుల్లో పొడి వాతావరణం నెలకొంటుంది. కాగా, రానున్న నాలుగు రోజుల్లో రాష్ట్రంలో అక్కడక్కడా ఉరుములు,

మెరుపులతో కూడిన జల్లులు కూరుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. గత 24 గంటల్లో రామగుండంలో అత్యధికంగా 42.1 డిగ్రీల సెల్సియస్ గరిష్ట ఉష్ణోగ్రత నమోదైంది.

పిఎన్

మన్నె శ్రీనివాస్ రెడ్డి

రైతులకు హామీలన్నిటిని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు పరచాలని లేకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని... మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యుడు మన్నె శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు.. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు దీక్షలో ఆయన పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ అనాలోచిత నిర్ణయాల వల్ల రైతుల పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని రాబోయే రోజుల్లో మంత్రులు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులపై ప్రజలు తిరగబడతారన్నారు

పిటిసి, మహబూబ్ నగర్

సందీప్ కుమార్ సుల్తానియా

ఈ ఏడాది వర్షాభావ పరిస్తితుల కారణంగా వేసవిలో నీటి సరఫరా చాలా కీలకమని , అన్ని గ్రామీణ ఆవాసాలలోని ప్రతి ఇంటికి తాగునీటిని సరఫరా చేయడం శాఖ బాధ్యత అని పంచాయత్ రాజ్ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా చెప్పారు. మిషన్ భగీరథ నీటి సరఫరా నిర్వహణ పై ఆయన ఈరోజు సమీక్షా సమావేశం నిర్వహించారు. అన్ని పంపు సెట్ల మరమ్మతులను ఏప్రిల్ 12 నాటికి పూర్తి చేయాలని నిర్దేశించారు.

ప్రెస్ నోట్

పోస్టల్ బ్యాలెట్

పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ కవరేజీ కోసం ఎలక్షన్ అథారిటీ లెటర్ల కు దరఖాస్తు చేసుకున్న జర్నలిస్టులు, పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలి అనుకుంటే ఏప్రిల్ 12 వ తేదీలోగా పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తు చేసుకోవాలని ఎన్నికల సంఘం తెలియచేసింది. ఫారం 12 ను డౌన్లోడ్ చేసుకొని సెక్రటేరియట్ మీడియా పాయింట్ పక్కన

ఉన్న పబ్లిసిటీ సెల్ కార్యాలయంలో ఈనెల 12వ తేదీ సాయంత్రం 5 గంటలోపు సమర్పించాలని సూచించారు.

ప్రెస్ నోట్

**BJP:** The BJP enthusiastically celebrated its foundation day at the party's State headquarters at Nampally in Hyderabad today. Addressing the gathering, Union Minister and State BJP President Kishan Reddy extended heartfelt greetings on the occasion to party workers and highlighted significant milestones achieved under Narendra Modi's leadership, including abrogation of Article 370, construction of the Ram Mandir in Ayodhya and implementation of various welfare schemes aimed at uplifting poor and marginalized sections of society. He praised Narendra Modi's global leadership and India's heightened stature on world stage under his governance, and expressed confidence of a resounding victory for NDA with slogan "Phir Ek Baar" in upcoming general elections. ---PN/10

**WEATHER:** Heat wave conditions are likely to prevail at isolated pockets in Khammam, Nalgonda, Suryapet, Mahabubnagar, Nagarkurnool, Wanaparthy, Narayanpet, Jogulamba Gadwal districts of the State over the next 24 hours. The Meteorological Centre said in its daily weather report today said that hot and humid conditions are likely to prevail at isolated pockets in Rajanna Sircilla, Karimnagar, Peddapalli, Siddipet, Yadadri Bhuvanagiri, Ranga Reddy, Hyderabad, Medchal Malkajgiri districts of the State tomorrow. Thunderstorms accompanied by lightning and gusty wind are likely to occur at isolated places in several districts of State in the next four days. The highest maximum temperature of 42.1 degrees Celsius was recorded at Ramagundam yesterday, the report added.---PN/10

**CBI:** A State BJP delegation, led by National OBC Morcha president Dr Laxman, urged Governor C P Radhakrishnan to order a CBI investigation into telephone tapping issue during BRS regime. In a memorandum submitted to Governor, the BJP leader highlighted the ongoing investigation into alleged telephone tapping of private individuals and political opponents during previous BRS/TRS government from 2014 to 2023. The delegation expressed concern over serious breaches of privacy and security, with evidence emerging involvement of senior police officers orchestrating the operation. Allegations include extorting money from businessmen, reportedly with complicity of BRS leaders. The BJP urged Governor to seek a report from the State and initiate a thorough CBI investigation into it.---PN/11

**EXHIBITIOIN:** A special photo exhibition on 'Islamic Calligraphy' was inaugurated at Salar Jung Museum today. The exhibition features around 45